స్కెచ్

# చీకటి వెలుగులు

యస్. ఆర్. వారణాసి

చీకటి తర్వాత వెలుగు, వెలుగు తర్వాత చీకటి చూస్తామనుకోవడం లోకానికి పరిపాటి అయిపోయింది. కొందరి బతుకులు వెలుగులోనే తెల్లవారిపోతయి. మరికొందరి జీవితాలు వెలుగు చూసి చివరకు చీకటిలోనే నశించిపోతాయి. కాని దామాషాన్ని చాలమంది జన్మంతా చీకటి లోనే గడుస్తుంది.

ఆ చివరివాటి వర్గానికి చెందినవాడు శర్మ. శర్మ విద్యార్థికుడే. తనూ బి. ఏ. పూర్తిచేశాడు.

శారద రామారావుగారి కూతురు. గారా బంగా పెరిగినపిల్ల. ఆమె కడిగినముత్యంలా ఉండి, తెల్లజామిపండు వర్ణంలో ఉంటుంది ఆమె శరీర చ్ఛాయ. ఆమె అందచందాలు చూచి, ఆమె ఆ ఊరు బ్యూటీక్వీన్ అని విద్యార్థుల అభి ప్రాయం. శర్మకు శారద అంటే స్వప్నసుందరి. ఆమె తనకు దివ్యజ్యోతి, ఆశారేఖ.

అసలు శర్మకు వివాహం చాల చిన్నతనంలోనే అయింది. శర్మతండ్రి రాఘవరావుగారిది అంతా అదోక పంథా. తను పట్టిన కుందేటికి మూడేకాళ్ళు అనేరకం. శర్మకు పసితనంలో పెళ్ళిచేసి, ఆయన బాధ్యత తీర్చుకున్నారు రాఘవరావుగారు. కాని చిత్రమేమంటే శర్మకు పెళ్ళిఅయేనాటికి లోక జ్ఞానంకూడాలేదు. పెళ్ళంటే పల్లకీ ఎక్కడమే అన్న వయస్సులో పెళ్ళి అయిందన్నమాట. శర్మకు ఈనాటికీ తండ్రిని పూర్తిగా అర్థంచేసుకోలేక పోతున్నానా అని లోన వాదించుకుంటాడు.

వేసంగి సెలవుల్లో శర్మ బియే రిజల్టు వచ్చాయి. మామగారు రామారావుగారు శర్మను పదిరోజులు ఉండేలా తమగ్రామం రమ్మని వ్రాశారు. శర్మకు నిజంగా వెళ్ళాలని ఉన్న కారణంగా మరురోజునే బయలుదేరి కాకినాడ వెళ్ళినాడు.

శర్మరాక అత్తవారింట్లో అందరినీ ఆనంద పరిచింది. అత్తగారు అల్లుని కుశలప్రశ్న లనంతరం పరీక్ష ప్యాసు అయినట్లు తెలిసి చాల సంతో షించామన్నారు. ఏమి సమధానం చెప్పాలో తెలీక శర్మ ఒక చిరునవ్వు నవ్వాడు. ఇల్లు చేరినది మొదలు శర్మకు ఆలోచనంతా ఒకేవ్యక్తిని గురించి. హాలులో కూర్చున్న శర్మకు ప్రక్క గదిలో కాళ్ళగజ్జెల ఘుణఘుణలు కలవరపరచిన మాట వాస్తవం. అంతలోకే శారద మెరపుతీగలా ఒక్కసారి మెరిసి చటుక్కున పెరటిలోకి తుర్రు మంది. శర్మకు ఏమిటో తెలియలి ఆరాటం. రైలాకోసం మజ్జాపెట్టిన పోజులలో చూపులు ప్రసరించాడు మన శర్మ. అల్లుడు వచ్చాడన్న సంతోషంతో అత్తగారు చురుకుగా వంట చేశారు ఒక వేపుడు కూరతో. కమ్మని పెరుగుతో అల్లుడు మామలు మాటామంతీ ఆడుకొంటూ భోజనాలు చేశారు.

శర్మకు ఏదో లోటుగానే అనిపించింది. అది తను శారదను తనివితీరా చూసి, నోటినిండా మాట్లాడలేక పోవడమే! ఆమె తన గదిలో వాయించుకొంటున్న వీణా స్వరం అతని హృద యంలో కొత్త అనుభూతులను కలుగచేసింది. మామగారి సంభాషణలు మాత్రం తనకు మొక్కు బడిగా మాత్రం అనిపించాయి. ఆయన రాష్ట్రం లోని పరిస్థితులను సమీక్షచేస్తూ రెండవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రవాటాకు 124 కోట్ల రూపా యలుమాత్రమే మంజూరు అయినవనిన్నీ, పారి శ్రామికంగా వెనుకబడి ఉన్న మన రాష్ట్రపురోగతి స్థాయి హెచ్చాలంటే, ఎన్నో భారీ పరిశ్రమలు ప్రారంభించాలని ప్రస్తావించి, రాబోయే భూ సంస్కరణలు ఏమైనా తమకు అపకారిగా ఉంటాయా అన్న ప్రశ్నలో శర్మవైపు చూసారు. శర్మ ఆలోచనలో ఉన్నట్లు ఆయన గ్రహిం చకపోలేదు.

మాటలోమాట అందుకొని రాడికల్ అగ్రేరి యను రిపార్మ్ దేశమంతటా ప్రవేశపెడతా రానిన్నీ, సోషలిస్టిక్ పాటరను ఆఫ్ సొసైటీ

సిద్ధాంతాన్ని ప్రభుత్వం కసిగా అమలు పరుస్తుందని శర్మ తన పొలిటికలు వ్యాసుని అనర్గళంగా, ఉపన్యాస ధోరణిలో వాక్రుచ్చాడు. ప్రయాణ బడలిక ఉంటుంది కాబట్టి పెందలకడే పడుదామని రామారావుగారు చెప్పటంతో, శర్మ నిద్రావస్థలో పడ్డాడు.

మరునాడు శర్మ వచ్చాడని తెలిసి ఊళ్ళో కరణంగారి అబ్బాయి శంకరం చక్కావచ్చాడు. కాకినాడ కళాశాలలో శంకరం ట్యూటరుగా పనిచేస్తూన్నాడు. శంకరం భార్యది శర్మ ఊరే. అందుకే శర్మకు శంకరంతో పరిచయం ఈనాటిది కాదు. శంకరం అత్తవారూరు వస్తే, శర్మ ఇంటి లోనే బిచాణా వేస్తాడు గంటల తరబడి.

మధ్యాహ్నపు టిఫెన్ అనంతరం శంకరం, శర్మ కలసి ఫ్రేజరుపేట వీధిగుండా పోయి. ఉప్పుటేరు దాటి పంటచేలపై వాహ్యాళికి పోయారు. ప్రకృతి చాల నిర్మలంగా ఉంది. పచ్చని చేలు పంటకొచ్చాయి కాబోలు నిండు చూలాళ్ళలా వరిపొట్ట లేసాయి. శంకరం కట్నాలను గురించీ, వివాహ సమస్యలను గురించీ ఊకదంపుడుగా కొట్టేస్తున్నాడు. వీరేశలింగంగారి వర్థంత్యోత్సవములు జోరుగా ఆంధ్రలో జరుగుతూనే ఉన్నాయని, కన్యాశుల్కం గురజాడవారి సందేశం సినీమాల ద్వారా కూడా ప్రజలముందు పెట్టినా కూడా, సంఘంలో తగినంత మార్పులు రాలేదనిన్నీ, తన లెక్చరును ఆపాడు. శర్మకు శంకరం ధోరణి కొంచెం చికాకుగానే అనిపించింది ఏమిటో ఈ "మానవుడికి ఈ వింత ఊహలు ఎందుకు పొడగట్టాయో" అని తా నాలోచనలో పడ్డాడు. చటుక్కున శర్మకు "వరలక్ష్మి" కళ్ళముందు నాట్యమాడినట్లు అనిపించింది. వరలక్ష్మి శంకరం చెల్లెలు. మసకచీకట్లు క్రమ్మడంతో, వారు గృహోన్ముఖులైనారు.

శర్మకు శారద యాటిట్యూడ్ కటువుగానే అనిపించింది. ఆంధ్రా పారిస్ అనబడే కాకినాడలో పుట్టి పెరిగిన శారద, కార్యం కానిదే భార్య భర్తతో మాట్లాడకూడదన్న తత్వంకో నయాగరా జలపాతంలాగా పాతాళానికి కృంగిపోయాడు. తుఫాను చెలరేగిన హిందూమహాసముద్రంలా కల్లోలపడినమాట కాదనలేం.

ఆ రాత్రి శర్మ ఏమిటో చాలా ఉత్సాహంగా ఉన్నాడు. భర్త వచ్చాడన్న కారణంగాబోలు శారద కొత్తగా చూసిన "మల్లీశ్వరి" సినీమాలోని "పిలిచినా బిగువటరా-భళిరాజా" పాట మోతగా వీణపై వాయించింది. ఆ పాట వంపులు, సొంపులుకు, శర్మకు నిజంగా గుక్క తిరగనేలేదు. మధుర మంజుల స్వరాన్ని విని అవ్యక్తమయిన రసానుభూతి పొందేవాడిలా శర్మ ఫీలయ్యేవాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే శారద ప్రత్యక్షంగా తనముందు నాట్య భంగిమలు చేస్తూన్నట్లు అనిపించేది. నేనుమాత్రం పాడలేనా అని "ఎందుకే నీకింత తొందరా ఓ చిలుకా" అన్న పాట లోలోన గొణుక్కున్నాడు శర్మ. ఈలాటి అనుభూతులతోనే శర్మ బరువుగా పది రోజులు గడిపి, తన స్వగ్రామం అయిన కొవ్వూరు చేరుకున్నాడు.

ఇల్లుచేరినది మొదలు శర్మకు ఒకటే ఒక సమస్య పీల్చి పిప్పిచేసింది. "ఉద్యోగం పురుషలక్షణం," "ఆడది తిరిగి చెడుతుంది, పురుషుడు తిరగక చెడుతాడు" అన్న తండ్రి పొడుపుమాటల గాయాలు భరింపనివిగా తయారైనాయి. ఇష్టంలేకపోయినా, మానవుడు కొన్నిపనులు చేయాల్సివస్తుంది. "బ్రతకలేక బడిపంతులు ఉద్యోగం" అన్న శర్మ, తండ్రి పట్టుదలపై లోకలు హైస్కూలులో మేష్టరుగా చేరాడు. ఉపాధ్యాయ వృత్తిలోని నైతిక విలువలు శర్మకు తెలియనివి కావు. కాని పుట్టెడు విద్యలు పొట్టకోసమే అన్నదానిలో నగ్నసత్యం శర్మకు తెలియవచ్చింది. ఉద్యోగవృత్తిలో చేరాక, కాలెండరు కాగితాలు బరువుగా తిరగబడి పోయాయి.

శారదకు జ్వరం అని వచ్చిన ఉత్తరం శర్మను నిజంగా కలవరపెట్టింది. కలవరపెట్టదూ పాపం భార్యకు అయి వస్తే! తండ్రి వారంరోజులక్రితం కార్యముహూర్తం పెట్టమని మామగారికి వ్రాసిన ఉత్తరం జ్ఞప్తికి వచ్చింది. తను ఒక ఉద్యోగంలో చేరాడు. కార్యంచేసి, శారదను తీసుకువద్దామని తండ్రి ఆలోచన. శర్మ ఆటంబాంబు పడిన నాగసాకిలా అయిపోయాడు మానసికంగా. ఏదో బెంగ. చూడాలని వాంఛ. కాని తను వెళ్ళడానికి ఎలా

కుదురుతుంది? హెడ్‌మాష్టరు నాయుడుగారు అసలే చిన్నచిన్న వాటికి కష్సమంటూ ఉంటాడు. మళ్ళీ ఉత్తరం వచ్చింది, టైఫాయిడ్ ఫీవరని. క్లాసులో పాఠంచెబుతున్న శర్మకు కళ్ళవెంట నీళ్లు తిరిగాయి. వెంటనే మరునాడు బయలుదేరివెళ్ళటానికి స్థిరపరచుకున్నాడు కూడా హెడ్‌మాష్టరు పర్మిషనుతో.

ముందుగానే తన తలిదండ్రులు కాకినాడ చేరారు. శారదకు జ్వరంతగ్గలేదు. శారద ఆరోజు కారోజు క్షీణించసాగింది. 'ఆరోమైసిను'ట్యూబ్‌లు ఎన్ని వాడినా ఫలితం శూన్యం అయింది. డాక్టర్లు మాత్రం ఏవేవో ఇంజక్షన్లు ఇస్తూనేఉన్నాడు. సంధి హెచ్చింది. సంధిలో కూడా "పిలచినా బిగువటరా"అన్న పాటే. అందాల భరణి, మణిలా ప్రకాశించే కోడలుకు ఎలావుంటుందాన్న బాధలో అత్తమామల ఆరాటం ఎక్కువయింది.

శర్మకు చూపుమాత్రం దక్కింది. ప్రపంచంలో సజ్జనులు అల్పాయుష్కులు, దుర్మార్గులు అందరీ ఆయువులూ పోసుకొని బ్రతుకుతారు. ఏవేవో ఎవరికి తోచినది వారు అన్నారు లోకులు.

శర్మలోని కాంతి పోయింది. చిన్నతనంలో అయిన తన వివాహం, పెళ్ళియీడు వచ్చేసరికి అంతా మాయ అయింది. ఏమిటో విధి వైపరీత్యం అనుకున్నాడు, జీవితపు విలువల లోతులు తెలియని శర్మ.

శంకరం శర్మ పరామర్శకు వచ్చాడు. అతననేక విధాల శర్మను ఓదార్చాడు. తన చెల్లెలు వరలక్ష్మి పెళ్ళయిన పదహారురోజుల పండుగైనా వెళ్ళకుండా పోయినట్టు చెప్పి, విధి వైపరీత్యం దాట ఎవరి శక్యంలేదని ఫిలాసఫికల్ గా చెప్పాడు.

చిరప్రాయంలో భర్తను కోల్పోయిన వరలక్ష్మికి పునర్వివాహం చేయడంలో శంకరంకు ఏమీ అఘాయిత్యం అనిపించలేదు.

కాని తన ఆర్థిక పరిస్థితులు చూస్తే, ద్వితీయ వివాహం ఆశాజనకంగా అనిపించలేదు. కాని శర్మ మీద ఆశ కలిగింది. ముఖాముఖి మాట్లాడలేక కాకినాడనుంచి ఉత్తరం వ్రాశాడు.

శర్మా!

మానవుడు స్వతంత్రుడు కాడు. కాలవాహినిలో, జీవితంలో అనేక మార్పులు తలవని తలంపుగా వస్తూంటాయి. వచ్చేవి రాకమానవు. మనతో చెప్పివస్తాయా? కాని జీవితంలో కష్టసుఖములను సమంగా యెంచి మానవుడు తన పురోగతిని చూచుకోవాలి.

సంఘం,సమాజం అన్న పదాలకు అర్థంపోయింది. జీవితరేఖలు చిగిర్చి, జకసించాలని ఉండటం మానవ సహజం. నీవు భగ్నహృదయుడవు. నా చెల్లెలు—వరలక్ష్మి భగ్న హృదయ. నీవు విద్యావంతుడవు. నీవు నా చెల్లెలిని వివాహమాడినచో...?

క్షమించు, శంకరం.

శర్మకు జీవితపు విలువలు తెలియసాగాయి. వరలక్ష్మిని వివాహమాడటంలో తప్పేమీ లేదనుకొన్నాడు. కాని పేరు మార్చాడు శారద అని. చీకటి తర్వాత వెలుగు, వెలుగు తర్వాత చీకటి చూస్తామనుకోవడం లోకానికి పరిపాటు అయిపోయింది. కొందరి బతుకులు వెలుగులోనే తెల్లారిపోతాయి. మరికొందరి జీవితాలు వెలుగుచూసి చివరకు చీకటిలోనే నశించిపోతాయి. కాని దామాషాని చాలామంది జన్మ అంతా చీకటిలోనే గడుస్తుంది...

---

అమాయకంగా కలలుకంటూండే చిన్నతనపు రోజుల్లో మనం జీవితంలో అన్నింటికీ అడ్డదార్లుంటాయని నమ్ముతాం. నామట్టుకు నేను నా తారుణ్యపు తొలిరోజుల్లో గాఢంగా నమ్మేవాడిని --ఒక వంద పౌనులుగాని ఒక అందమైన యువతినిగాని సంపాదించడానికీ, కీర్తిప్రతిష్ఠలు అందుకోడానికీ, అడ్డదారులు ఉంటాయని. వయస్సు గడిచి అనుభవాలుమీదపడిన తరువాత అంతకంటే సూక్ష్మ విషయాలను అడ్డదారిన వెళ్ళి అందుకోవడానికి ప్రయత్నిస్తాం—ఆత్మనిగ్రహం, కష్టనివారణ, సౌఖ్యలబ్ధి, ఇలాంటివి. ఈ నిశ్వరహస్యాన్ని అర్థంచేసుకోవడానికీ, ఆనందాన్ని అనుభవించడానికీ బైరాగి చిట్కాలు వుంటాయేమోనని ప్రయత్నించి చూస్తాం. కాని జీవితంలో దేనికీ అడ్డదారి లేదనీ, జీవిత రహస్యాన్ని విడమర్చి చెప్పే "కిటుకు" ఎవరిదగ్గిరా ఉండదనీ తెలుసుకోవడం వివేకం.—సి. ఇ. యమ్. జోడ్.